క్లుప్తంగా

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం


మాట్లాడుతున్న ఆదిమూలపు విశాల్

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను గెలిపిస్తే.. అభివృద్ధిని చేతల్లో చూపిస్తామని ఆ పార్టీ యువ నాయకుడు ఆదిమూలపు విశాల్ పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరు అంబేడ్కర్ నగర్‌లో పర్యటించిన ఆయన ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. శ్మశానవాటికకు ఫెన్సింగ్, ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సీఎం జగనన్న నేతృత్వంలో ఇంటింటికీ మంచి నీరు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్ము ప్రభుదాసు, దేవరపల్లి కావ్య, దుగ్గిరాల పేర్రాజు, తుల్లిబిల్లి క్రాంతికుమార్, యారమల నిరంజన్, ఎల్చూరి వెంకట శేషమ్మ, గద్దల రాజేష్, పందిటి అశోక్, మోష, చింతకుంట్ల పద్మారావు, గొల్లపూడి సునీత పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ విద్యాధరి

గుడ్లూరు: మండలంలోని రావూరు, గుడ్లూరు గ్రామాల్లోని 7 పోలింగ్ కేంద్రాలను కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి మంగళవారం పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ వెంకటరమణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు వీఆర్వోలు చలమారెడ్డి, హరిబాబు ఉన్నారు.

ఏడుగురు గైర్హాజరు

జరుగుమల్లి: మండలంలో టెన్త్ పరీక్షలు రెండో రోజు మంగళవారం ప్రశాంతంగా సాగాయి. జరుగుమల్లిలో 182 మంది విద్యార్థులకుగాను ఇద్దరు, కామేపల్లిలో 195 మందికిగాను ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లు సునన్న కుమార్, సుధాకర్‌రావు, కె.చిరంజీవి, మల్లికార్జున తెలిపారు. ఎస్సై వి.వెంకటేశ్వరరావు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జరుగుమల్లి: జరుగుమల్లి మండల పరిధిలోని కె.బిట్రగుంట కేజీబీవీలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాదెండ్ల ప్రవంతి తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో 40 సీట్లు, 7వ తరగతిలో 2, ఇంటర్(ఎంపీసీ) ప్రథమ సంవత్సరంలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఏప్రియల్ 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద పిల్లలు, డ్రాపౌట్స్, సింగిల్ పేరెంట్ విద్యార్థులు, అనాథ బాలికలకు తొలి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. వివరాలకు 9676585896, 6301620940ను సంప్రదించాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని రెండు పదో రగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి జె.ప్రసాద్‌రావు ఆకస్మిక తనిఖీ చేశారు. రెండు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎటువంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు. ఎస్సై కె.శివనాగరాజు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పొగాకు అత్యధిక ధర కేజీ రూ.232

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం అత్యధిక ధర రూ.232 పలికింది. పొందూరు క్లస్టర్ గ్రామాల రైతులు 819 బేళ్లను వేలానికి ఉంచగా 773 కొనుగోలయ్యాయి. కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.226.45 పలికింది. వేలంలో మొత్తం 22 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు తెలిపారు. మండలంలోని వీఆర్ కోట వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో మంగళవారం తెల్లవారుజామున సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

పీసీపల్లి: మండలంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో కనిగిరి శాఖకు చెందిన పలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తనిఖీల్లో దాదాపు 26 బృందాలు పాల్గొన్నారు. అదనపు లోడ్ వినియోగిస్తున్న 33 సర్వీసులను గుర్తించి వారికి రూ. 1.37 లక్షల జరిమానా విధించారు. తనిఖీల్లో డీపీఈ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు, కనిగిరి ఈఈ ఎం హరిబాబు, కనిగిరి ఏడీఏ ఉమాకాంత్, డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఏఈలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్


మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, వేదికపై చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: మనమంతా జగనన్న కోసం సైనికుల్లా పనిచేద్దాం.. కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దామని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కనిగిరి రూరల్ మండలానికి చెందిన సచివాలయ బూత్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులతో మంగళవారం «మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం» పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సంక్షేమ లబ్ధిదారుల వద్దకు వెళ్లి జగనన్న అందించిన లబ్ధిని వివరించి, జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసే విధంగా చైతన్యవంతం చేయాలన్నారు. బూత్ స్థాయిలో ప్రతి లబ్ధిదారున్ని కలిసి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించాలన్నారు. సంక్షేమ పథకాలు సుదీర్ఘంగా కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం చేయాలని తెలియచేయాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని ప్రజలను అభ్యర్థించాలన్నారు.

పార్టీ కోసం పనిచేసిన తప్పక గుర్తింపు

పార్టీ కోసం కష్టపడి, నిజాయితీగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ తప్పక గుర్తింపు ఉంటుందని దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో సైనికుల్లా పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రతి బూత్ లెవల్‌లో పార్టీకి మెజార్టీ రావాలన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కన్వీనర్లు అందరూ సమష్టి ప్రణాళికతో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి అన్నారు. బూత్‌ల వారీగా పార్టీ శ్రేణులు కమిటీలుగా ఏర్పడి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేశారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా ప్రతి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ రాజీవ్ పాలడుగు, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్, వాసవీసత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, కోటమ్మ, మూలే గోపాల్‌రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, పోతు వెంకట రమణారెడ్డి, కోటంశెట్టి మోహన్‌రావు, ముద్దా బాబు, బ్రహ్మారెడ్డి, ఆదాం, లింకన్, మూలే గోవిందరెడ్డి, కసిరెడ్డి రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలకు అండగా ఉంటా


దుకాణాల్లో ప్రచారం చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్


కోటతిప్పల్లో ప్రచారం చేస్తున్న నేతలు


బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

కనిగిరి రూరల్: వ్యాపార వర్గాలకు అండగా ఉంటామని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో, దుకాణాల్లో మంగళవారం దద్దాల నారాయణ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ ప్రతి దుకాణానికి వెళ్లి దుకాణదారులతో మాట్లాడి ఓట్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందించిన ప్రజా సంక్షేమ పాలన గురించి వివరించారు. ప్రభుత్వం వ్యాపారస్తులకు కల్పించిన మేలు, మంచిని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. వాసవీసత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, నాయకులు మాదాల సుబ్బారావు, తడికమళ్ల వెంకటేశ్వర్లు, మాదాల సూరిబాబు, దేవకి రాజీవ్, మీరావలి, పలుకూరి భాస్కర్, వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు. వ్యాపార ప్రముఖులు దద్దాల నారాయణను ఘనంగా సన్మానించారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని కోటతిప్పల, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి దద్దాల నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్‌ను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. యూత్ అధ్యక్షులు భవనం క్రిష్ణారెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ బూత కమిటీల సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు, గ్రామ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎంపీటీసీ నరాయణస్వామి, గృహ సారథుల కన్వీనర్ మద్ధితిరుపతయ్య, జి.ఆదినారాయణరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

పామూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని మార్కొండాపురం పంచాయతీ అంకభూపాలపురానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాత్రి సర్పంచ్ పుట్లూరి నారాయణరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు బింగి మాలకొండయ్య, అంకయ్య, చిన్న వెంకయ్య, కామినేని మాలి, లక్ష్మయ్య, నాగేషు, బింగి పెద్దన్న, కొండయ్య, కామినేని వెంకయ్య, నాగార్జున, నాగయ్య, గుజ్జుల అజయ్, బింగి నరసింహ, నారాయణ, చొప్పరపు నారాయణ, వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమపథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎం అనంతరెడ్డి, జె.గోవిందయ్య, కటికల వెంకటరత్నం, రాగిపిండి బాల అంకిరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.



అంకభూపాలపురంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు

గుడ్లూరు: రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని జాతీయరహదారిపై మోచర్ల, రావూరు గ్రామాల వద్ద సోమవారం రాత్రి జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..చత్తీస్‌ఘడ్ నుంచి బెంగళూరుకు ప్లాస్టిక్ పట్టల లోడుతో వెళ్తున్న లారీ మోచెర్ల వద్దకు వచ్చే సరికి ముందు వెళుతున్న లారీని అదుపుతప్పి వెనుక వైపున ఢీకొట్టింది. ప్రమాదంలో ఢీకొట్టిన లారీ డ్రైవర్ బాలుకు తీవ్ర గాయాలు కావడంతో కావలికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరుకు తరలించారు. బసిరెడ్డిపాలేనికి చెందిన మార్తాల రమణారెడ్డి కావలి నుంచి గుడ్లూరు వస్తుండగా రావూరు గేటు వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న ఆటో ఢీకొట్టడంతో రోడ్డు పై పడ్డారు. గాయాలైన రమణారెడ్డిని కావలికి తరలించారు.

పాపిరెడ్డి భౌతికకాయానికి నివాళి

కనిగిరి రూరల్: విశ్రాంత హెచ్ఎం, ప్రముఖ కవి పిడుగు పాపిరెడ్డి మంగళవారం మృతి చెందారు. పాపిరెడ్డి భౌతికకాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు ఓకేరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్ రెడ్డి, కమతం రమణారెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, జేవీవీ జాతీయ కార్యదర్శి ఎస్‌కే గయాజ్, కవులు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కొండ్రెడ్డి నాగిరెడ్డి, పాలూరి శివ ప్రసాద్, గ్రంథాలయ అధికారి అహ్మద్ షరీఫ్‌లు కవి పిడుగు పాపిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



పాపిరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

పామూరు: వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి మాతృమూర్తి అంబటి కాంతమ్మ (92) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.

ఆరోగ్య సురక్షతో అందుబాటులో వైద్యసేవలు

సీఎస్‌పురం(పామూరు): ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల ద్వారా కార్పొరేట్ వైద్యసేవలు పేదలకు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ సందిరెడ్డి మురళి అన్నారు. మండలంలోని ఆర్‌కేపల్లి సచివాలయం వద్ద మంగళవారం ఆరోగ్యసురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ రాజేష్ 249 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. పీఎస్‌లు సోము శశికళ, జి.సురేష్, సీహెచ్‌ఓ యం.వెంగయ్య, ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాసులురెడ్డి, శ్రీరామ లక్ష్మీకాంతమ్మ, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

మామిడిలో పురుగుల నివారణ ముఖ్యం


మామిడి రైతులకు సూచనలిస్తున్న ఉద్యానశాఖాధికారి జ్యోతి

ఉలవపాడు: మామిడిలో పురుగుల నివారణ చాలా ముఖ్యమని ఉలవపాడు ఉద్యానశాఖాధికారి జ్యోతి తెలిపారు. మండల పరిధిలోని కరేడులో సస్యరక్షణపై రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా తామరపురుగులు, పండు ఈగ ఉలవపాడు ప్రాంతంలో అధికంగా ఉన్నాయని వాటి నివారించాలని తెలిపారు. తామరపురుగుల నివారణకు తెలుపు, పసుపు, బులుగు జిగురు అట్టలను చెట్టుకు ఒకటి చొప్పున పెట్టుకుని నివారించాలని తెలిపారు. పండు ఈగ నివారణకు ఏప్రిల్, మేలో లింగాకర్షక బుట్టలను వాడాలని తెలిపారు. తోటల్లో వాటిని కట్టాలని తెలియచేశారు. మార్చి నెలా ఖరుకు కాయలకు ఫ్రూట్ కవర్లు కట్టడం వల్ల పండు ఈగ కాయనుసోకకుండా నివారించవచ్చని తెలిపారు.

శివాలయాన్ని సందర్శించిన డిప్యూటీ స్తపతి


వాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న స్తపతి

గుడ్లూరు: గుడ్లూరులో నూతనంగా నిర్మించనున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రదేశాన్ని కర్నూలు జిల్లా డిప్యూటీ స్తపతి నెహ్రూ మంగళవారం పరిశీలించారు. నూతన శివాలయ నిర్మాణంపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. పురాతన నీలకంఠేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తొలగించి ఆ స్థానంలో రూ.1.47 కోట్లతో నూతన ఆలయం నిర్మిస్తున్నారన్నారు. నూతన దేవస్థాన నిర్మాణంలో గర్భగుడిని వెనక్కి జరుపుకుని గుడికి శంకుస్థాపన చేసుకోవచ్చన్నారు. కందుకూరు దేవాదాయ శాఖ ఈఓ రామకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

కందుకూరు: హిజ్రాలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ విద్యాధరి సూచించారు. కందుకూరులోని ఉప్పుచెరువు వద్ద హిజ్రాలకు అవగాహన కల్పించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన హిజ్రాలు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు ప్రాధాన్యాన్ని వారికి తెలియజేశారు. అందరితో పాటు మీరు కూడా ఓటు హక్కు పొంది ఉన్నారని, ఓటు ఒక ఆయుధంగా మీరు వినియోగించుకోవాలని చెప్పారు. ఓటు హక్కు పొందని వారు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.


హిజ్రాలకు అవగాహన కల్పిస్తున్న సబ్ కలెక్టర్ విద్యాధరి

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని రావుల కొల్లు గ్రామానికి చెందిన కాకాని ఆదాము, వేంపాడు గ్రామానికి చెందిన మద్దిరాల హరీష్ కుటుంబ సభ్యులు పది మంది మంగళవారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలతో పాటు అన్ని వర్గాల్లోని పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ పాలన నచ్చడంతోనే టీడీపీ, ఇతర పార్టీలను వీడి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, కాకాని ఏసోబు, మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసమే


ఉప్పుచెరువు ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో బుర్రా దంపతులు

- వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు: జగనన్న ప్రభుత్వంలో ప్రతి అడుగు ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగుతుందని వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు కోరారు. కందుకూరులోని 3వ వార్డు ఉప్పుచెరువు ప్రాంతంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో విస్తృతంగా పర్యటిస్తూ ప్రతి ఓటరును కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఉప్పు చెరువులోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపిస్తూ, బాణా సంచా కాల్చి ఘనస్వాగతం పలికారు. బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రతి ఇంటి వద్ద ఆగుతూ ప్రతి ఒక్కరినీ పరామర్శిస్తూ ఆద్యంతం ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల మోములో కనపడుతున్న సంతోషం వైఎస్సార్ సీపీ గెలుపుకు ఢోకా లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, జిల్లా నాయకులు డీసీహెచ్ మాలకొండయ్య, సచివాలయ కన్వీనర్లు పెయ్యల వెంకటరమణయ్య, తలారి ప్రసన్న కుమారి, పి.పరిశుద్ధరావు, నగళ్ల నారయ్య, షేక్ మస్తాన్ వలి, గణేషం గంగిరెడ్డి, సంగా నరశింహం, షేక్ బికారి, బిరుదుల సంధ్యారాణి, కామాక్షి నాయకుడు, ఉచ్చులూరి రవీంద్ర, సూరపోగు రాజశేఖర్, నాగూర్, శివకృష్ణ, యడ్ల మాధవరెడ్డి, శ్రీరామకుమార్ స్వామి, ఆలూరి సుందరరావు, జి.మాధవరెడ్డి పాల్గొన్నారు.

పామూరు రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుర్రా మధుసూదన్ యాదవ్‌ను స్కంధపురి పెయింటర్స్ యూనియర్ నాయకులు మంగళవారం మద్దతును తెలియజేశారు. ఆధునిక పోకడలతో ఉపాధి అవకాశలు కూడా ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న మ్యానిఫెస్టోలో ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని బుర్రా దృష్టికి తీసుకొచ్చారు. బుర్రా మాట్లాడుతూ విషయాన్ని పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళతానన్నారు. యూనియన్ అధ్యక్షుడు జమ్మలమడుగు రవి, కార్యదర్శి కంకణాల బ్రహ్మయ్య, మాలకొండయ్య, బిట్రా శ్రీను, దగ్గుమాటి నాగరాజు, బడుగు చిన్న రోజాబాబు, చిన్న బ్రహ్మయ్య, కరిముల్లా పాల్గొన్నారు.

జగనన్నది సంక్షేమ పాలన

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు సుదీర్ఘకాలం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసీ.. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో వైఎస్సార్ సీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం కార్యక్రమం కౌన్సిలర్ దేవకి రాజీవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ. లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం జరిగిందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, కే రామసుబ్బారెడ్డి, కౌన్సిలర్లు దేవరాజ్, దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, చింతం శ్రీను, ఎస్‌కే ఖాజా, పండ్ల ఖాదర్, సత్యవతి, పులి శ్రీను, శ్రీరాం సతీష్, జీ అబ్రహం లింకన్, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, ఎస్‌కే మీరావలి, కనమర్ల కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, యోగిరెడ్డి, దేవకి సుబ్రహ్మణ్యం, ముచ్చర్ల ధర్మ, తడికమళ్ల వెంకటేశ్వర్లు, వేమా మురళీ, నాగమణి, భారతీ, షకీలా, తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ గఫార్ పార్టీ శ్రేణులు

రాజ్యాధికారంలో బీసీల భాగస్వామ్యం ఘనత జగన్‌దే

- ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎక్కువగా ఉన్నారనే కందుకూరును బీసీలకు కేటాయించారు
- బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి జగన్‌కు గిఫ్ట్ ఇవ్వాలి
- నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో బుర్రా


నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బుర్రా

కందుకూరు: వెనుకబడిన వర్గాలైన బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్రంలో అనేక మంది బీసీలకు జగన్‌మోహన్‌రెడ్డి టిక్కెట్లు కేటాయించారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక పామూరు రోడ్డులో జరిగిన నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా ఉన్నారని జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి బీసీ వర్గానికి చెందిన తనకు కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించారన్నారు. కందుకూరు వచ్చి 15 రోజులే అవుతున్నా అన్ని వర్గాల నుంచి అద్భుతమైన మద్దతు వస్తుందన్నారు. నియోజకవర్గంలోని బీసీలంతా అన్ని వర్గాల ప్రజలు ఏకమై జగన్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా బీసీ వర్గం నుంచి వచ్చిన తనను గెలిపించాలన్నారు. ఎన్నికల్లో 25వేలకు పైగా మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేవలం బీసీలకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా వారిని గెలిపించే బాధ్యత కూడా జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు పదవులకే పరిమితం కాకుండా అనేక కార్పొరేషన్లు, దేవాలయ చైర్మన్లు, టీటీడీ బోర్డు మెంబర్లుగా, మంత్రి పదవుల్లోనూ బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో నాయీ బ్రాహ్మణులకున్ని విధాల అండగా ఉంటానని, త్యాగరాజు స్వామి గుడిలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేసేందుకు మూడు లక్షల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాయీ బ్రాహ్మణులకు అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, టీటీడీ బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య, కాశయ్య, పార్టీపట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీ, నాయీ బ్రాహ్మణ నాయకులు చింతలపూడి సురేష్, కొచ్చెర్ల చిరంజీవి, ద్రోణాదుల శింగయ్య, తదితరులు పాల్గొన్నారు.